RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి166 పేజీలు 04 సోమవారం01 డిసెంబర్2025

## ప్రభుత్వ సొమ్ముతో ప్రచారమా

# రేవంత్ పర్యటనను నిలిపివేయాలి

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనకు సిద్ధమవ్వడంపై ప్రతిపక్ష ఎమ్మెల్సీ కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారువ్యవహారంపై కవిత తీవ్రంగా స్పందిస్తూ, ఇది “ముమ్మాటికీ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమే” అని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని ముఖ్యమంత్రి పర్యటనను వెంటనే నిలిపివేయాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం ట్వీట్‌తో సరిపెట్టకుండా, ఆమె తన అభ్యర్థనను అధికారిక రూపంలోకి తీసుకువెళ్లడానికి సిద్ధమయ్యారు. ఈ ఆరోపణలపై త్వరలోనే ఆమె ఎన్నికల సంఘానికి అధికారిక ఫిర్యాదు చేయనున్నారు





## మీరే అసలు

# విలన్లు

మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ కౌంటర్ ఇస్తోంది. తెలగాణకు అసలైన విలన్లు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావే అని ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలే నిర్ణయించారని కాంగ్రెస్ ఎంపీ మల్లురవి కౌంటర్ ఇచ్చారు.

## నేటి నుండి ప్రజాపాలన

# ఉత్సవాలు

మన సాక్షి గొంతుక డెస్క్ డిసెంబర్ 1 నుంచి మక్తల్ ప్రజాపాలన ఉత్సవాలు ప్రారంభమవుతాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. డిసెంబర్ 2న కొత్తగూడెంలో, డిసెంబర్ 3న హుస్నాబాద్, 4న అదిలాబాద్, 5న నర్సంపేట, 6న దేవరకొండలో, 7న ఓయూలో ప్రజాపాలన ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు.8న గ్లోబల్ సమ్మిట్ ప్రారంభమవుతుందని, 9న 2047 విజన్ డాక్యూమెంటును ఆవిష్కరిస్తామని చెప్పారు.




# 100 రవి లు పుట్టుకు వస్తారు..

మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్నో తెలివి తేటలున్న ఇమ్మడి రవి అలా మారడానికి కారణం ఈ వ్యవస్థలేనన్నారు. ఐ బొమ్మలో తాను కూడా సినిమాలను ఫ్రీగా చూశాననిసీపీఐ నారాయణ తెలిపారు. ఆరేడు వందలు పెట్టి ఎలా చూసేదని నేను చూశానని పేర్కొన్నారు.ఒక హిడ్మాను చంపితే వెయ్యి మంది హిడ్మాలు పుడుతారని.. అలానే ఒక బొమ్మ రవిని చంపితేనో, జైల్లో వేస్తేనో మరో 100 మంది వస్తారని తెలిపారు.



# కరెంట్ చార్జీలు పెంచారా...



మన సాక్షి గొంతుక డెస్క్ రెండు విద్యుత్ పంపిణీ కంపెనీలు తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీమరియు తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి కరెంట్ టారిఫ్‌ను పెంచకూడదని స్పష్టమైన నిర్ణయం తీసుకున్నాయి.నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది వినియోగదారులకు భారీ ఊరటనిస్తోంది. ఇప్పటికే రెండు డిస్కమ్‌లు తమ ఏఎన్యువల్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్ మరియు టారిఫ్ ప్రతిపాదనలను తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ లో సమర్పించాయి.ప్రతిపాదనల్లో కీలకంగా ఎటువంటి ఛార్జీల పెంపు లేదని డిస్కమ్‌లు పేర్కొనడం గమనార్హం



# మరో రైల్వేలైన్‌కు గ్రీన్‌సిగ్నల్

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో 10 ఏళ్ల తరువాత నూతన రైల్వే లైన్‌కు గ్రీన్‌సిగ్నల్ అందింది. దాదాపు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రామగుండం-మణుగూరు రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ నుండి సూత్రప్రాయ ఆమోదం లభించింది.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఈ ప్రాజెక్ట్ ముందుకు కదిలింది. సుమారు 4,000 కోట్ల రూపాయల వ్యయంతో రైల్వే మార్గం నిర్మించనున్నారు.




# ఏఐటీయుసి ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం.

**మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణం** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ప్రాంతంలో ఉన్న సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలు కంటి కి సంబంధించిన జబ్బులతో బాధపడుతున్న వారు ఈ శిబిరంలో ఉచితంగా వైద్యులు సేవలు అందించడం జరుగుతుందని, అవసరమైన వారికి వివిధ ఆరోగ్య భీమా కింద ఆపరేషన్ లు కరీంనగర్ లో వారి హాస్పిటల్ నందు చేస్తారని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ శిబిరంలో వంద మంది కి పైగా హాజరు కాగా డాక్టర్ మైథిలి పరీక్షలు నిర్వహించారు. కొంత మంది కి ఆపరేషన్ లు అవసరమని డాక్టర్ నిర్ధారించారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారికి కరీంనగర్ లోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్ కి తీసుకెళ్ళి ఆపరేషన్ చేస్తామని డాక్టర్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వైద్యులు కే.మైథిలి, హాస్పిటల్ మేనేజర్ యాదగిరి, హాస్పిటల్ సిబ్బంది రమేశ్, అజయ్, అన్వేష్, స్నేహ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నీటి వెనుక ఉన్న నిస్సహాయతను గుర్తించిన నీడ సంస్థ నోటి క్యాన్సర్‌తో మంచానికే పరిమితమైన డ్రైవర్



**మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణం** గాజుల సతీష్ కుటుంబానికి ?5,000 ఆర్థిక చేయూతతన 50వ జన్మదినాన్ని సేవకు అంకితం చేసిన ఎన్నారై దాత అలుగుబెల్లి వేణుగోపాల్ గారి సహకారంతో, నీడ సంస్థ ద్వారా బాధిత కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేతసమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న నీడ సంస్థ, మరోసారి మానవతా సేవలో ముందడుగు వేసింది.విఠల్ నగర్, గోదావరిఖనికి చెందిన గాజుల సతీష్ (వయసు 45 సంవత్సరాలు) వృత్తిరీత్యా డ్రైవర్. ప్రతీరోజు డ్రైవింగ్ చేసే ఆదాయమే కుటుంబానికి జీవన ఆధారం. కానీ ఆయన గత 8 నెలలుగా నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ మంచానికే పరిమితం కావడంతో, సంపాదన పూర్తిగా నిలిచిపోయింది. ఆయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఆసరా అయిన వ్యక్తి అనారోగ్యంతో మంచాన ఉండటంతో, వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో పూట గడవడం కూడా కష్టంగా మారింది.ఈ విషయం కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్ గారి ద్వారా తెలుసుకున్న నీడ సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, ఈ కుటుంబాన్ని ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. 50వ జన్మదినాన్ని ఒక సేవా సంకల్పంగా జరుపుకున్న (ఎన్నారై). దాత అలుగుబెల్లి వేణుగోపాల్ గారి సహకారంతో, పేషెంట్ వైద్య ఖర్చులు మరియు కుటుంబ అవసరాల కోసం నీడ సంస్థ తరపున ?5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు రమేష్ గౌడ్ మాట్లాడుతూ:"జన్మదినం అనేది కేవలం వేడుక కాదు, అవసరంలో ఉన్న కుటుంబానికి ఆసరా ఇవ్వడానికి ఒక అవకాశం. వేణుగోపాల్ గారు చూపించిన మానవతా సంకల్పం సమాజానికి ఆదర్శం, స్ఫూర్తి" అని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో నీడ సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చుక్కల శ్రీనివాస్, కాలనీ ప్రజలు పాల్గొని తమ సంఘీభావాన్ని మరియు మద్దతును తెలియజేశారు. సమాజంలో అవసరంలో ఉన్న కుటుంబాలకు సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నీడ సంస్థ కోరింది

# వృద్ధులకు,దుప్పట్లు,పంపిణీ చేసిన, ప్రజా జ్యోతి విలేకరి. బోయ ప్రసాద్:




**సత్తుపల్లి నవంబర్ 30 మన సాక్షి న్యూస్:**భరణిపాడు గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణి.సమాజసేవే జీవిత లక్ష్యం బోయ ప్రసాద్ భరణిపాడు గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు కార్యక్రమం జరిగింది. సమాజసేవలో తన జీవితం కొనసాగతుంది అని బోయ ప్రసాద్ అన్నారు ప్రతి సంవత్సరం వృద్ధులుకు దుప్పట్లు వితంతులకు చీరలు పంచుతున్నారు మానవసేవే మాధవసేవ మరియు నిజమైన భక్తి అంటే ఇలాంటి వారికీ సహాయం చేయటమే అని అన్నారు. గ్రామంలో చలివేంద్రం, ఏర్పాటు చేయటం మంచి నీరు బోరు వేయించటం ఇలాంటి గొప్పపనులు అనేకం చేస్తున్నారు. ప్రతి ఒక్కరు బాగుండాలి అభివృద్ధి చెందాలనే ఆశ తనకు ఉందన్నారు లేమిలో కూడా సహాయం చేసే వారే గొప్పవారు అన్నారు. ఈ కార్యక్రమంలో మందపాటి చిన్న మాధవరెడ్డి పరగడుపు అప్పారావు, వీరయ్య జూన్ పీటర్ మొదలైన వారు పాల్గొన్నారు.




# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి చేర్యాల సిఐ శ్రీను

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయ పరిసర ప్రాంతాలలో ఆదివారం రోజు న్యూసెన్సులు, దొంగతనాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ఉండటానికి భక్తులకు, యాత్రికులకు రూములు కిరాయికి ఇచ్చు యజమానుల రూముల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవల్సిందిగ రూములలో కిరాయికి ఉండేటటువంటి యాత్రికుల వద్ద ఖచ్చితంగా ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు తీసుకోవాల్సిందిగ రూములు కిరాయికి ఇచ్చు యజమానులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి యస్ఐ మహేష్ పాల్గొనడం జరిగింది.

# సర్దార్ చొరవతోనే తెలంగాణకు స్వాతంత్రం

**బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి**



**మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియల్:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి యూనిటీ మార్చ్ ఈనెల 23 ప్రారంభమై ఆదివారం తో ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి మంచిరియల్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమూర్ల ప్రదీప్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతోనే 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్రం వచ్చిందని అన్నారు తెలంగాణ ప్రజల మానప్రాణాలు, సంస్కృతిని కాపాడిన గొప్ప వ్యక్తి సర్దార్ పటేల్ అని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణకు చేసిన సేవలు నేటి యువతరం యాది చేసుకోవాలని ముమ్ముందు తరాలకు కూడా పటేల్ చరిత్రను తెలిసేలా మనమంతా కృషి చేయాలని అన్నారు నరేంద్ర మోడీ వికసిద్భారత్ లక్ష్యంగా ఈ దేశానికి సేవలందిస్తున్నారని దానికి ప్రజలంతా సహకరిస్తే భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతం అయిందని ప్రజలలో ఈ యాత్ర విశేష స్పందన ఆదరణ వచ్చిందని అడుగడుగునా యాత్రికులకు నీరాజనాలు ప్రజలు పలికారని అన్నారు ఈ యాత్ర లో మమ్మల్ని భాగస్వామ్యం చేసిన భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



# ప్రపంచ దేశాలే అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ని పాటిస్తున్నాయి

**జగిత్యాల జిల్లా నవంబర్ 30 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లోప్రతి ఆదివారం గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా చాడ వెంకటరమణ ఆర్య వైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొని గొల్లపెల్లి మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల,వేసి నివాళ్లు అర్పించరు. అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోని ప్రతి ఆదివారం జరిగె అంబేద్కర్ స్మరణం కార్య క్రమానికి నిర్వహించడం ఎంతో అభినందనీయం అని కార్య క్రమాన్నీ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పీఠికను కచ్చు కొమరయ్య సబ్యులు అందరి చేత చదివి వినిపించారు. అనంతరం చాడ వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకే దిక్సూచిగా నిలిచిన భారతరత్న అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ని ప్రపంచ దేశాలు పాటిస్తున్నాయి ఈ దేశ పౌరులమైన మనం అంబేద్కర్ ను ప్రతి ఆదివారం స్మరించుకోవడం గర్వకారణం ఈ కార్యక్రమానికి నేను పాల్పంచుకున్నందుకు నాకు ఇంత ఆనందంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ వాదులు కి అభినందనలు తెలిపారు.హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో కచ్చు కొమురయ్య,చౌటపల్లి తిరుపతి,న్యాయ వాది చిర్ర దిలీప్,ఎర్ర సంపత్, వెలిచాలా బుచ్చన్న,క్యాస సతీష్,రజక సంఘం అధ్యక్షుల కలకోట సత్యం, బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఉపాధ్యక్షులు తుడుం నర్సయ్య,భోజనపు శ్రీనివాస్,సామల వీర స్వామి, చిట్యాల దుబ్బయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్. ఎఫ్. సి. ఎల్. అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు బయ్యాపు ప్రభంజన్ రెడ్డి కి ఆత్మీయ సత్కారం



**మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణం**ఫెర్టిలైజర్ సిటీ. పొన్నం రాజన్న గౌడ్ స్వామిని కూడ మనాలి ఠాకూర్ సన్మానించినారు. మహిళా విభాగం నాయకురాలు పొన్నం రాజమణి ఆధ్వర్యంలో నిర్వహణ...మనాలి ఠాకూర్ ఆత్మీయ ఆహ్వానంపాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బెంద్రం రాజి రెడ్డి, బూర్ల శ్రీనివాస్ ఆర్. ఎఫ్. సి. ఎల్. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి రామగుండం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆలయం ఆవరణంలో బిక్ష సమయానికి విచ్చేసి ఆమె చేతుల మీదుగా స్వాములకు బిక్ష వడ్డించి వారిని హృదయపూర్వకంగా డిసెంబర్ -5 న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణంలో జరిగే మహా పడి పూజ ఉత్సవానికి అందరూ స్వాములు రావాలని మనస్ఫూర్తిగా స్వాములందరిని ఆహ్వానించింది. ఆ తరువాత ఆలయం లో కొబ్బరికాయ లు కొట్టి మ్రొక్కుకున్నారు. తరువాత ఆలయం అధ్యక్షులు బయ్యాపు ప్రభంజన్ రెడ్డి ని శాలువాతో సత్కారించి, కమిటీ సభ్యులందరికి ఆహ్వానం అందించింది. పొన్నం రాజన్న గౌడ్ స్వామిని కూడ మనాలి ఠాకూర్ సన్మానించినారు. మహిళా విభాగం నాయకురాలు పొన్నం రాజమణి ఆధ్వర్యంలో నిర్వహణ జరిగింది.ఆలయానికి ఎల్లపుడు ఆమె సహాయం అందిస్తానని హామీ ఇచ్చింది. ఆమె వెంట ఎలుకలపల్లి గేట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బూర్ల శ్రీనివాస్, గౌతమి నగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు బెంద్రం రాజి రెడ్డి, ఆర్. ఎఫ్. సి. ఎల్. అయ్యప్ప స్వామి ఆలయం కమిటీ సభ్యులు, స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న

**డాక్టర్ మట్టా దయానంద్. సల్లగుళ్ల నరసింహారావు:**



**సత్తుపల్లి నవంబర్ 28 మన సాక్షి, న్యూస్ :**సత్తుపల్లి మండలం.సిద్దారం గ్రామంలో, నక్క వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలియజేసిన,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,కి, ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి విక్రమార్కకి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, శ్రీ తుమ్మల నాగేశ్వరావు కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమం లో, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ఇందిరమ్మ కమిటీ, కార్యకర్తలు,లబ్ధిదారులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, సల్లగుళ్ల, నరసింహారావు యూత్ కాంగ్రెస్ నాయుకులు, ఎన్ ఎస్ యు ఐ. నాయకులు పాల్గొన్నారు.




## శంకర్రావుపేట్ బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి గా గోలీ గంగారెడ్డి

### సర్పంచ్ అభ్యర్థిగా గోలీ గంగారెడ్డి

**జగిత్యాల జిల్లా 30 నవంబర్ మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం శంకర్ రావు పేట్ గ్రామపంచాయతీ బీసీ జనరల్ రిజర్వేషన్ పరిధిలో ఉండడంతో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా గోలీ గంగారెడ్డి నీ ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం వార్డు సభ్యులను కూడా ఎంపిక చేశారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పార్టీ నేతలు తెలిపారు, ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి వార్డు సభ్యుల అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ మండల మరియు గ్రామ నాయకులు అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.అభ్యర్థులకు, మరియు పార్టీ కార్యకర్తలకు, మండల పార్టీ నేతలు, క్రింది స్థాయి కార్యకర్తలను కలుపుకొని సమన్వయంతో పనిచేసి బిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలక్టర్"





**సత్తుపల్లి నవంబర్ 30, మన సాక్షి న్యూస్:**వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు,కుంచపర్తి తదితర గ్రామాలలో గల ఐకెపి,సహకార సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం కల్లూరు సబ్ కలక్టర్ అజయ్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు.రాజకీయాలతీతంగా ధాన్యం కాటాలు వేయాలని తెలిపారు.నేటి నుండి రెండు రోజులపాటు తుపాను ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని రైతులు తమ ధాన్యాన్ని టార్పాల్ వేసి తడవకుండా భద్రపరుచుకోవాలని సూచించారు.తహశీల్దార్ మాణిక్ రావు,వ్యవసాయాధికారి పచ్చల రాంమోహన్,రెవిన్యూ అధికారులు,జి.పి.ఓ.లు,ఐకెపి, సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు

## గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకున్నే ఎన్నుకుందాం



**జగిత్యాల జిల్లా నవంబర్ 30 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామం పై పట్టు ఉండి గ్రామ సమస్యల పై పూర్తి అవగాహన ఉన్న అభివృద్ధి చేసే నాయకున్నే గెలిపించుకోవాలని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు గ్రామం అబివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది కావున ప్రతి ఒక్కరు నిజాయితీగా ఓటు హక్కును వినించుకోవాలి ప్రపంచ గతిని మార్చగల శక్తి ఒక్క 'ఓటు'కే ఉన్నది. అలాంటి ఆయుధాన్ని వృథా చేసుకోవడం, లేదా ప్రలోభాలకు గురై అమ్ముకోవడం వంటివి చేయడం రాజ్యాంగ విరుద్ధం. ఒక వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తించి, వ్యవస్థ మార్పునకు నాంది పలుకుతుంది ఓటు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ వంతు కర్తవ్యంతో ఉన్నత నాయకులను ఎన్నుకొనే విధానం ఎన్నిక. కాబట్టి ప్రతి పౌరుడు తమ ఓటును వినియోగం చేసుకొని సరైన నాయకుడిని ఎన్నుకున్నప్పుడే రాజ్యాంగ రచయిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, ఆయన కన్న కలలు నెరవేరుతాయి. పురుషులతో పాటు మహిళలకూ సమాన ఓటు హక్కును కల్పించిన మహానేత అంబేద్కర్. 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేసిన మహనీయుడు అంబేద్కర్.అని అన్నారు

## సిద్ధారం కాంగ్రెస్ అభ్యర్థిగా తోటకూరి లక్ష్మణ్ రావు:



**సత్తుపల్లి నవంబర్ 30,మన సాక్షి న్యూస్ :**సిద్ధారం గ్రామపంచాయతీ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, మండల పరిధిలోని, గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో ఎన్నికల హడావుడి సందడి మొదలైంది పంచాయతీ ఎన్నికలు జరగను నేపథ్యంలో, సర్పంచ్ అభ్యర్థిగా తోటకూర లక్ష్మణ్ ఎంపిక చేశారు, ఇందులో భాగంగా,మట్ట చెన్నారావు, గుత్తా వసంతరావు. కొండ వినయ్ కుమార్, ఆధ్వర్యంలో,ఇంటింటికి, గడపగడపకి, తిరుగుతూ, కాంగ్రెస్ యొక్క అభివృద్ధి ఫలాలు, ప్రజలకు వివరిస్తూ ప్రచారం మొదలుపెట్టారు.ప్రజల యొక్క అవసరాలు తెలుసుకొని తీర్చడానికి, ఎప్పుడు ముందుంటానని, తెలియజేస్తున్నారు. కాంగ్రెస్ యొక్క అభివృద్ధిని, తెలియజేస్తూ, ప్రజలం ప్రజల యొక్క మద్దతును పొందుతున్నారు. గ్రామ పంచాయతీలు రాజకీయం రసవత్వంగా మారింది. ఇప్పటికే, మట్ట చెన్నారావు గుత్తా వసంతరావు కొండా వినయ్ కుమార్ అనుచరులు, కార్యచరణ ప్రారంభించారు. గ్రామస్తులు లక్ష్మణులకు మద్దతు తెలిపేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. రాష్ట ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ గ్రామ నాయకులు. గద్దల రామకృష్ణ.%జ% గోలమూడి కృష్ణయ్య నాకు ఆదినారాయణ. తాళ్ల రాజేంద్ర. నల్లంటి రాంబాబు, నల్లగట్ల మోహన్, సాదు నాగమణి, సాదు పాపయ్య,తడకముల ప్రసాద్. తోటకూర శివ. కిన్నెర శివ. సాదు కృష్ణమ్మ. సాదు వెంకటేశ్వర్లు. సాదు వెంకయ్య. తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



## రెడ్డి సంఘం చెంగిచెర్ల నూతన కమిటీ ఏకగ్రీవం

**మేడిపల్లి/మన సాక్షిగొంతుక**చెంగిచర్ల రెడ్డి సంఘము నూతన కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం కార్యక్రమం ముగిసింది. రెడ్డి సంఘం చెంగిచర్ల ఆడక్ కమిటీ మోతే రఘు తిరుపతిరెడ్డి, చిర్ర శ్రీధర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, ఆధ్వర్యంలో నూతన రెడ్డి సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులు బొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి శశిధర్ రెడ్డి, అధ్యక్షులు బండం వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, . రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి .శేఖర్ రెడ్డి, కోశాధికారి రఘుపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, కో ఆప్షన్ మెంబర్ రంగా బ్రహ్మన్న గౌడ్ నూతన కమిటీని శాలువతో సత్కరించినారు. నూతన రెడ్డి సంఘం కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం రెడ్డి సంఘం చెంగిచెర్ల కమిటీ సభ్యులు, రెడ్డి సంఘం కుటుంబ బంధువులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి.



**జనగామ, నవంబర్30:**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న జర్నలిస్టులకు సంబంధించిన ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని కనీసం కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి లేదని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య ఇప్పటివరకు ఊసే లేదని ఆరోగ్య భీమా పథకం ఆటకెక్కిందని చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయని ఈ సమస్యల సాధన కోసం నేడు టిడబ్ల్యుజేఎఫ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కన్వీనింగ్ కమిటి రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కోకన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయకుమార్, తన్నీరు శ్రీనివాస్, వల్లలా జగన్, బాపూరావు, ఆర్.వెంకటేశ్వర్లు ఏం.యాదగిరి జి. వెంకటేశ్వర్లు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి చలో సమాచార భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనగామ జిల్లా (టిడబ్ల్యుజెఎఫ్) అధ్యక్షులు నీల నరేశ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




## శంకర్‌పల్లిలో మొదటి రోజు నామినేషన్ల జోరు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**రెండో విడత పంచాయతీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శంకర్‌పల్లి మండలంలో మొదటిరోజు ఆదివారం 8 క్లస్టర్ (మహారాజ్ పేట, మోకిల, టంగుటూరు, ఎల్వర్తి, కొత్తపల్లి, పర్వేద, రావులపల్లి కలాన్, మహాలింగాపురం) గ్రామాలలో 18 నామినేషన్లు జిపిలకు రాగా, 42 నామినేషన్లు వార్డులకు అందాయని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. డిసెంబర్ 2 వరకు ఉదయం గం. 10:30 నుంచి సాయంత్రం గం. 5 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు.



## ఎలిమినేడు ప్రీమియర్ లీగ్ సీజన్ 8 బహుమతుల పంపిణీ

**-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:**ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి కుమారుడు కీఎఖే మంచిరెడ్డి విక్రమ్ రెడ్డి జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఎలిమినేడు ప్రీమియర్ లీగ్ (ఇపిఎల్) సీజన్%-%8 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేయడానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంకేఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి),క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి క్రీడలను ప్రోత్సహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి ఇటువంటి టోర్నమెంట్ ఎంతో ఉపయోగపడతాయని, క్రీడల వలన, మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని , శరీర దేహ దారుఢ్యాన్ని, పెంపొందించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, మాజీ ఉప సర్పంచ్ మేడ్చల్ రాంరెడ్డి, నాయకులు రామ్ రెడ్డి, బుట్టి నరసింహ, బుట్టి మహేష్ చంటి, గడ్డం శేఖర్ గౌడ్, దొండ శివా రెడ్డి, ఆర్గనైజర్లు సతీష్, స్వామి, గిరి, జీ. శివ, వెంకటేష్, చారి, గ్రామ క్రీడాకారులు, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
సోమవారం01 డిసెంబర్2025

# గ్రామపంచాయతీ ఎన్నికల స్క్రూటినీపై పర్యవేక్షణ

## పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు



**మన సాక్షి గోంతుక న్యూస్//మహమ్మదాబాద్,ప్రతినిధి:** మహమ్మదాబాద్ మండల రైతు వేదికలో జరుగుతున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియ ఆదివారం వేగంగా కొనసాగింది. ఈ స్క్రూటిని చర్యలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రత్యక్షంగా పరిశీలించడం విశేషం.క్లస్టర్1కి చెందిన మహమ్మదాబాద్, కంచన్‌పల్లి గ్రామాల సర్పంచ్ మరియు వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు సమర్పించిన నామినేషన్లు ఒక్కొక్కటిగా పరిశీలనకు వచ్చాయి. అధికారులు నామినేషన్ పత్రాలను సరిచూస్తున్న తీరు, పత్రాల ధృవీకరణ, లోపాల పరిశీలన వంటి అంశాలను కలెక్టర్ స్వయంగా గమనించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలో పారదర్శకత, నిష్పక్షపాతం అత్యంత ముఖ్యం అని గుర్తు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం తప్పులేకుండా స్క్రూటిని పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి ఒత్తిళ్లు, ప్రభావాలు లేకుండా ఎన్నికల విధులను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. స్క్రూటిని కార్యక్రమంలో మండల అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 30 హైదరాబాద్ చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు.ఆదివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ అనుమాల లింగయ్య భవన్ లో బిసి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ...జనగణలలో కులగణన చేపట్టకుండా గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన ఉద్యమాలకు వెరసి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కుల గణన చేపడతామని ప్రకటించిఆర్డినెన్స్ జారీ చేయడమే బీసీల మొదటి విజయమని, అలాగే బీసీల కు రాజ్యాంగబద్ధమైన హక్కులు ఇతర డిమాండ్లు కూడా పరిష్కరించే వరకు బీసీలు ఉద్యమాలను కొనసాగిస్తూనే ఉండాలని, కులగణన లెక్కలు వచ్చిన తర్వాత విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో బీసీల వాటా లభిస్తుందని ఇట్టి విషయాన్ని వివిధ రంగాలలో పనిచేస్తున్న బీసీ నాయకత్వం క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.భారతదేశం ప్రపంచంలో అగ్ర దేశంగా అభివృద్ధి చెందుతుందని పాలకులుప్రకటించుకుంటున్నారని దేశంలో 56 శాతం బీసీలు వివక్షతకు గురవుతుంటే దేశం ఎలా అగ్రరాజ్యం అవుతుందని, నిజంగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే చట్టసభల్లో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కల్లబొల్లి మాటలు,,ఓట్ల రాజకీయాలు చేయవద్దని తక్షణమే కేంద్ర%శీ%లో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీలకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న ఉన్న క్రిమిలేయర్ ఎత్తివేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బీసీలకు మినహాయింపు ఇవ్వాలనిఅన్నారు ఆయన వెంట కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# గెలిస్తే గ్రామాల అభివృద్ధి చేస్తా...

## సర్పంచ్ అభ్యర్థిగా పోతుల వెంకటేష్ నామినేషన్...

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని పోతుల వెంకటేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా పోచన్నపేట క్లస్టర్ వద్ద బిఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్లి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఐదో వార్డుకు బొట్టు సుధాకర్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను ప్రజలు ఆశీర్వదించాలని, సర్పంచ్ ఎన్నికలలో గెలిచి గ్రామ అభివృద్ధికి ముందుంటానని, గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటికి సంబంధించిన నిధుల కోసం ప్రభుత్వం వద్దకు వెళ్లి సంబంధించిన అధికారులతో మాట్లాడి గ్రామానికి రావలసిన ప్రభుత్వ నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని గ్రామాభివృద్ధి తన లక్ష్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలు నాయకులు కార్యకర్తలు తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏ భాస్కర్ రెడ్డి, కే బాలిరెడ్డి ,దయాకర్ రెడ్డి, ఏ.రాజిరెడ్డి బిఆర్ఎస్ తదితరులు పాల్గొన్నారు.



# వినోద్ గురుస్వామి ఆధ్వర్యంలో

## అయ్యప్ప మహా పడి పూజ...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 30 హైదరాబాద్ బాలానగర్ లోని రాజు కాలనీ కి చెందిన వినోద్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడి పూజ ఆదివారం రోజున అంగ రంగ వైభవము గా జరిగింది. ఈ పడి పూజ కార్యక్రమానికి యాదగిరి మహా గురు స్వామి హాజరై మహా భక్తి శ్రద్ధలతో వందలాది అయ్యప్ప స్వాములతో అయ్యప్ప భక్తి గీతాలతో ఆ ప్రాంతం మారుమోగింది.రాజు కాలనీ బాలానగర్ ఫతేనగర్ ప్రాంతానికి చెందిన అయ్యప్ప స్వాములు సివిల్ స్వాములు ప్రముకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ పడి పూజ లో బండారి నవీన్ యాదగిరి మహా గురు స్వామి వినోద్ గురుస్వామి ప్రముఖ జర్నలిస్ట్ రాజగోపాల్ మరియు వందలాది అయ్యప్ప స్వాములు సివిల్ భక్తులు పాల్గొని అయ్యప్ప తీర్థ ప్రసాదాలు తీసుకొని అనంతరం బిక్ష లో పాల్గొన్నారు

# అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రులు, ఎమ్మెల్యే





**మన సాక్షి గొంతుక/మల్యాల,నేరెళ్ళ శ్రీనివాస్**మల్యాల మండలం కొండగట్టులో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో భారీగా నష్టపోయిన బాధితులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు మాజీ మంత్రి జీవన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పరామర్శించారు.?ఈ ప్రమాదంలో సుమారు 30 మందికి పైగా వ్యాపారస్తుల దుకాణాలు పూర్తిగా దగ్ధమై, భారీ ఆస్తి నష్టం జరిగింది. బాధితులను ఓదార్చి, వారికి ధైర్యాన్ని అందించారు.తక్షణ సహాయం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రమాద బాధితులలో ఒక్కో కుటుంబానికి తక్షణ సహాయంగా ?20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.ప్రమాదంలో నష్టపోయిన ఏడు దుకాణాల యజమానులకు మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని ఏడు లక్షల రూపాయల రుణాలను ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు.?సోమవారం ప్రారంభం కానున్న రోడ్డు పనుల పునరాలోచన చేసి, వారికి విద్యుత్ కనెక్షన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు.?భవిష్యత్తులో బాధితులను ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్

## వేసిన ఇజ్జగిరి రాములు



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, బండ నాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి రాములు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు ప్రకటించడంతో నేడు కోడువటూర్ క్లస్టర్లో నామినేషన్ వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే బండనాగారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామానికి నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని, ప్రజల సమస్యలు రైతుల సమస్యలు ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ అవకాశం కల్పించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన విజయ్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 30 హైదరాబాద్ ఆదివారం రోజున సత్య భారతి కన్వేషన్ హాల్ లో జరిగిన కొందుర్గు గ్రామ రాయికంటి వారి పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వదువరులని ఆశీర్వాదించిన తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి కేటీఆర్ సేన రంగారెడ్డి యువసేన అధ్యక్షుడు జి విజయ్ కుమార్ అతని వెంట ఎన్ జంగయ్య ఎన్ శ్రీనివాస్. %ూ%. శ్రీమివాస్ స్టార్. బుచ్చన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లిలో మొదటి రోజు నామినేషన్ల జోరు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**రెండో విడత పంచాయతీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శంకర్‌పల్లి మండలంలో మొదటిరోజు ఆదివారం 8 క్లస్టర్ (మహారాజ్ పేట, మోకిల, టంగుటూరు, ఎల్వర్తి, కొత్తపల్లి, పర్వేద, రావులపల్లి కలాన్, మహాలింగాపురం) గ్రామాలలో 19 నామినేషన్లు జిపిలకు రాగా, 41 నామినేషన్లు వార్డులకు అందాయని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. డిసెంబర్ 2 వరకు ఉదయం గం. 10:30 నుంచి సాయంత్రం గం. 5 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు.



## అభివృద్ధి పథంలో నడిపిస్తా....

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, బండ నాగారం గ్రామానికి చెందిన గూడెమూల ప్రభాకర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రకటించడంతో కోడువటూర్ క్లస్టర్లో నామినేషన్ వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే బండనాగారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామానికి నిధులు వచ్చే విధంగా ప్రభుత్వంతో పోరాటం చేస్తానని తెలియజేశారు. ప్రజల సమస్యలు రైతుల సమస్యలు ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు.

# మండల కేంద్రంలో మొదటి నామినేషన్ దాఖలు చేసిన- ఆంగోత్ రవి నాయక్ సర్పంచ్ అభ్యర్థి



మన సాక్షి గొంతుక రామగుండం ప్రజా సేవకుడిగా పని చేస్తా ప్రజా సేవే లక్ష్యం ప్రజలే నా కుటుంబం ప్రజా సేవకుడిగా పని చేస్తా- రవి నాయక్‌పెద్దపల్లి జిల్లా అంతర్గా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన ఆంగోత్ రవి నాయక్ సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అలాగే రెండో వ్యక్తి మురుమూరు గ్రామానికి చెందిన మగ్గిడి ఉమాదేవి-సాగర్ సాగర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ టిటిఎస్ అంతర్గాం సర్పంచి అభ్యర్థి ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ పార్టీలకు సంబంధం లేకుండా ప్రజాసేవే అంకితం ప్రజలే నా జీవితం అనే నిదానంతో గత కొద్ది సంవత్సరాల నుండి మండల కేంద్రంలో ప్రజలకు నాకు ఆపద వచ్చింది అనగానే మీకు నేను అండగా ఉంటా అంటూ విద్యావేత్త యువ నాయకుడు ఆంబోతుల వినాయక నేనున్నానంటూ వారి కుటుంబాలకు అది ఆడపిల్ల పెళ్లి కావచ్చు, ఆరోగ్య సమస్య కానీ ఎలాంటి సమస్య ఉన్న, ఎలాంటి ఆపదలో ఉన్న కూడా మీకు నేను అండగా ఉన్నాను అంటూ సహాయ సహకారాలు నిరుపేదలకు వారి మిత్రబృందంతో సహాయ సహకారాలు మీ కుటుంబానికి మీకు కొడుకు లాగా, ఉంటూ రాత్రి పగలు తేడా లేకుండా నేనున్నానంటూ మండల కేంద్రంలోని నిరుపేదలకు సహాయ, సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుంది. దీనిలో భాగంగానే గతంలో పోలీస్ కు సంబంధిత ప్రభుత్వం నుండి పోస్టు పడడంతో వాటికి అర్హులైన,సంబంధిత నిరుపేద కుటుంబానికి చెందిన వారికి కూడా వారు ముందుకు వెళ్లడానికి శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి, ఇదే కాకుండా ఇలాంటి పరిస్థితుల్లోనైనా సమస్య వచ్చిందంటే తక్షణమే వారి కుటుంబానికి మేము ఉన్నాము అంటే ఆర్థికంగా కానీ అనారోగ్యం ఒక రకంగా గాని వారిని మా మిత్ర బృందంతో కలిసి వారి సమస్యను పరిష్కరించడం జరిగింది. అలాగే నేను అధికారమనే స్వార్థం లేకుండా నిస్వాగతం సేవతోఎల్లవేళలా ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా ఆపదలో ఉంటూ ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో ముందుకు రావడం జరిగిందని దీనిని ప్రజలు గ్రహించి నాపైన నమ్మకంతో మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని టిటిఎస్ అంతర్గం గ్రామ ప్రజలను కోరుతూమీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని టిటిఎస్ అంతర్గం గ్రామ ప్రజలను అభ్యర్థిస్తున్నట్టు, ప్రజా సేవే అంకితం ప్రజాసేవకుడిగా పనిచేస్తా నన్ను ఆదరించండి అభిమానించండి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతూ గ్రామాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసివెక్కి వెళ్లే విధంగా మన గ్రామాన్ని ముందుకు తీసుకు వెళ్తానని దీనికి మీరు నన్ను ఆశీర్వదించి అభిమానించి మీ అమూల్యమైన ఓటుతో గెలిపిస్తారని మనసారా కోరుకుంటున్నాను అని గ్రామ ప్రజలను ఆంగోత్ రవి నాయక్ అభ్యర్థించడం జరిగింది.

# కొండగట్టు అగ్నిప్రమాద బాధితులకు జాగృతి నాయకుల పరామర్శ



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్తెలంగాణ లోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన కొండగట్టులో రాత్రిపూట జరిగిన భారీ అగ్నిప్రమాదంలో తీవ్రంగా ఆస్తి నష్టం జరిగి షాపులు నిర్వహించుకునే అనేక కుటుంబాలు దిక్కు తోచని స్థితిలో రొడ్డున పడ్డాయాని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.నిరుపేదలైన దాదాపు 35 కుటుంబాలు వారి షాపులు దగ్ధం కావడంతో వారు పూర్తిగా దిక్కు తోచని స్థితిలో ఉన్నారని వారు అన్నారు. సమాచారం రాగానే స్థానిక అధికారులు సకాలంలో స్పందించి ఉంటే ఇంత పెద్దగా అస్థి నష్టం జరిగేది కాదని వారు అన్నారు. త్వరలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు కొండగట్టు దర్శనం చేసుకోవడం ఆనవాయితీ ఇక్కడికి వచ్చే భక్తులు వివిధ వస్తువులు కొనుగోలు చేస్తారనే ఉద్దేశంతో ప్రతి షాపు యజమానులు దాదాపు 4 నుంచి 5 లక్షల వరకు సామాగ్రిని కొనుగోలు చేసుకుని పెట్టుకున్నారని రాత్రి జరిగిన ప్రమాదంలో వారు సర్వం కోల్పోయారని ప్రభుత్వం వెంటనే బాధితుల కుటుంబాలను అదుకోవాలిప్రతి కుటుంబానికి జరిగిన నష్టాన్ని అంచనావేసి ఈ పేద కుటుంబాలకు అదులోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట జాగృతి మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, యువజన నాయకులు హుస్నాబాద్ రాజ్ కుమార్, మహిళ విభాగం నాయకురాలు జంగ అపర్ణ, విజయ్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# కొండగట్టులో ప్రమాదం 26 ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలు దగ్ధం



జగిత్యాల జిల్లా నవంబర్ 30 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులో శనివారం రాత్రి ప్రమాదవశాత్తు జరిగిన కరెంట్ సర్క్యూట్ కారణంగా వరుసగా ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలకు మంటలు అంటుకుని భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో మొత్తం 26 దుకాణాలు పూర్తిగా దగ్ధం కాగా వ్యాపారులకు లక్షల రూపాయల నష్టం సంభవించింది.సమాచారం అందుకున్న వెంటనే సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘటనాస్థలానికి చేరుకుని దగ్ధమైన దుకాణాలను స్వయంగా పరిశీలించారు. వ్యాపారులను పరామర్శించిన వారు వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని పోలీసులకు ఆదేశించినట్లు,దుకాణదారులకు విద్యుత్ శాఖ మరియు రెవెన్యూ శాఖల ద్వారా ప్రభుత్వ స్థాయి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.చిన్న వ్యాపారులు నష్టపోకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.